అల్లూరి.. అందరికీ ఆదర్శం

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

పెడన: అల్లూరి అందరికీ ఆదర్శమని అతిథులు కొనియాడారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వి.ఏసుబాబు, మేనేజర్ వి.నాగేశ్వరరావు నివాళులర్పించారు.

- శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ కేసీఎస్వీ రామారావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాట సమయంలో గిరిజనులను ఉత్తేజపరచి బ్రిటిష్ వారిని ఎదిరించిన యోధుడు, విప్లవ సింహం అల్లూరి అని కొనియాడారు. గెరిల్లా పోరాటంతో బ్రిటిష్ వారిని గడగడలాడించి ముప్పతిప్పలు పెట్టిన యుద్ధవ్యూహం రచించి ఈ నేల నాది, గాలి నాది, నీరునాది అంటూ ఎక్కడ నుంచి వచ్చావురా, మా మీద మీ పెత్తనమేంటని గర్జించిన దేశభక్తుడు అల్లూరి సీతారామరాజును మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి, రూపానాగశ్రీ, శ్రీనుబాబు, వెంకన్న, గంగాధర్, విజయ్, రాజ్యలక్ష్మి, దుర్గ, ఉదయభాస్కర్, శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయంలో..

కోనేరుసెంటర్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని కృష్ణా విశ్వవిద్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్‌బాబు అతిథిగా పాల్గొని సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అడవి బిడ్డలు ఆదివాసీల్లో స్వాతంత్య్ర కాంక్షను రగిల్చిన గొప్ప వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భీకర ఉద్యమం చేసి తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరుగెట్టించాడన్నారు. అంతటి గొప్ప పోరాటయోధుడు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి కిరణ్‌కుమార్, సి డి సి డీన్ రామశేఖర్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల విభాగాధిపతి మారుతి, అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ శాంతి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ వై.శివశంకర్, ఆర్ఐ నస్రీన్ ఆరా, సర్వేయరు జి.వెంకటేశ్వరరావు, వీఆర్వోలు కాకుశేశ్వరరావు, చలమలశెట్టి ప్రసాద్, వరప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని నగరంలోని పంపులచెరువు వద్ద ఎలక్ట్రికల్ ఈఈ కార్యాలయంలో నిర్వహించారు. ఈఈ భాస్కరరావుతో పాటు సిబ్బంది సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక గొడుగుపేటలో నేతాజీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, మైనంపూడి సాయిబాబు, కొండా ప్రసాద్, విన్నకోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుని జీవితం నేటి తరానికి ఆదర్శం

బంటుమిల్లి: మణిమేశ్వరం పంచాయితీ శివారు రాజుల కాలనీలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మండల పార్టీ అధ్యక్షుడు కె. వీరబాబు, న్యాయవాది రంగనాథ్ బొర్ర కాశీ, సర్పంచ్ జి. బాలస్వామి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రినిసపాల్ డాక్టరు ఎస్. జగన్‌మోహన్‌రావు.. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు


పెడన మున్సిపల్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న గూడూరు తహసీల్దార్ శాంతి


అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న శోభన్‌కుమార్


సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎలక్ట్రికల్ ఈఈ భాస్కరరావు, సిబ్బంది

క్లుప్తంగా

గణపేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



గణపేశ్వరం(నాగాయలంక): మాసశివ రాత్రి పర్వదినం పురస్కరించుకుని స్థానిక శ్రీదుర్గా గణపేశ్వర స్వామి వార్ల ఆలయాల్లో గణపేశ్వర స్వామికి గురువారం విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త మండల శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు)పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ పోతుకూచి వెంకట నాగసాయి శాస్త్రి, సత్యనారాయణశర్మ బ్రహ్మత్వంలో శివలింగానికి పసుపు, కుంకుమ, విభూది, నారికేళ, గోక్షీరం తదితర ద్రవ్యాలతో అభిషేకించారు. ఈ సందర్భంగా దాతలు, భక్తుల ఆర్థిక సౌజన్యంతో గణపేశ్వరం, పరిసర గ్రామాల ప్రజలు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



అవనిగడ్డ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అతిథులు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో గ్రీన్ ఇండియా మిషన్ స్మార్ట్ లివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ త్రినాథ్, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ జయకుమార్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మొక్కలు నాటితే పర్యావరణ పరిరక్షణ జరిగి స్వచ్ఛమైన గాలి, వాతావరణం ఏర్పడుతుందన్నారు. మొక్కల పెంపకంపై తల్లిదండ్రులకు అవగాహన పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ ఆదాల రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కో ఆర్డినేటర్ అశోక్, డీన్ సుధాకర్‌తో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

కాసానగర్(మోపిదేవి): మండలంలోని కాసానగర్ వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. సేకరించిన వివరాల మేరకు అవనిగడ్డ మండలం సీతాలంకకు చెందిన పడమట సుధ ద్విచక్ర వాహనంపై చల్లపల్లి నుంచి ఇంటికి వెళ్తున్నారు. మచిలీపట్నం వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొనడంతో మహిళ రోడ్డుపై పడిపోయింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అవనిగడ్డకు చెందిన 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద ఘటన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి



పెడన: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన స్థానిక శ్రీవాసవి క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 90వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లూరి చిన్నా.. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం వైద్య శిబిరాల కమిటీ చైర్మన్ ఆత్మకూరి సురేష్ కుమార్, పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖుడు జల్లూరి చిట్టి కోటయ్య, సంఘం సభ్యులు పాదర్తి శ్రీను, జల్లూరి రంగారావు, తుమ్మలపల్లి సుధీర్, భవిరిశెట్టి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ పాక్షికం



మచిలీపట్నంటౌన్: విద్యాసంస్థల బంద్ నగరంలో పాక్షికంగా జరిగింది. 'నీట్' పేపర్ లీకేజీని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఇచ్చిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా నగరంలో బంద్ పాక్షికంగా జరిగింది. ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌కు పూర్తిగా సహకరించగా ప్రభుత్వ, మునిసిపల్ పాఠశాలలు యథావిధిగా పని చేశాయి. నగరంలో బంద్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కీర్తి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ మచిలీపట్నంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్‌కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయన్నారు. 'నీట్' పేపర్ లీక్ కావడంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా దర్యాప్తు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించండి

న్యాయమూర్తి కేవీ రామకృష్ణయ్య



చిలకలపూడి(మచిలీపట్నం): విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అన్నారు. జిల్లా కోర్టులోని న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, చట్టాలు వాటి పరిధి, శిక్షలను తెలియజేయాలన్నారు. నేరాలు వాటితో వచ్చే సమస్యలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పోక్సో చట్టం, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం, బాల్య వివాహాలు నిర్మూలన తదితర చట్టాల గురించి తెలియజేయాలని న్యాయమూర్తి తెలిపారు. సదస్సులో శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాంతి కల్యాణం



కోడూరు: వేదపండితుల మంత్రోచ్చరణలు.. బాజాభజంత్రీల మేళతాళాల నడుమ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి శాంతి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. కోడూరు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసి 16 రోజులు పూర్తి కావడంతో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

పేదల పెన్నిధి వంగవీటి రంగా


రేవతి సెంటర్‌లో రంగా విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మంత్రి రవీంద్ర


రంగా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ తదితరులు

మచిలీపట్నంటౌన్: స్థానిక చిలకలపూడి సెంటరులో ఉన్న వీఎం రంగా విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) వైఎస్సార్ సీపీ నాయకులు, కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాసంశెట్టి వాణిశ్రీ, మాచవరపు రాంప్రసాద్, పర్ణం సతీష్, ఐనం తాతారావు, కో-ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. రేవతి సెంటరులోని రంగా విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ, రాధా-రంగ మిత్ర మండలి అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కోనేరుసెంటర్: పేదల పెన్నిధి వంగవీటి మోహనరంగారావు అని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. రంగా 77వ జయంతిని పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రంగా చిత్రపటం వద్ద కిట్టు, నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర గిడ్డంగులు మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, పలువురు కార్పొరేటర్‌లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు: ఆకులమన్నాడులో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నివాళులర్పించారు. తరకటూరులో ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి చిన్నం వెంకట రమణమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెడన: పట్టణంలోని తోటమూల సెంటర్లోను, కాపులవీధిలోను రంగా విగ్రహాలకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సురేష్, 12వ వార్డు కౌన్సిలర్ మట్టా శివపావని, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

కె. కొత్తపాలెం(మోపిదేవి): కె. కొత్తపాలెం ప్రధాన సెంటర్‌లో మాజీ సర్పంచ్ చందన సుబ్బారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు.. రంగా విగ్రహానికి పూలమాల వేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. పెదకళ్లేపల్లిలో కూటమి ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ అరజా ఆశాదేవి, బాదర్ల లోలాక్షుడు, గుమ్మడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను: చెరుకుమిల్లిలో రంగా విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీనగరం, లక్ష్మీపురం, నీలిపూడి, పోడు తదితర గ్రామాల్లో వేడుకలు చేశారు.

నాగాయలంక: వంగవీటి రంగా జయంతి వేడుకలు గురువారం మండలంలోని నాగాయలంక, టి.కొత్తపాలెం, మర్రిపాలెం ఘనంగా నిర్వహించారు. మండల రాధా-రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో దివి మిత్రమండలి వ్యవస్థాపకుడు రాజనాల మాణిక్యాలరావు స్థానిక బస్టాండ్ చౌరాస్తా రంగా సెంటర్‌లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు మండలంలోని మర్రిపాలెం వంతెన సెంటర్, టి.కొత్తపాలెం లాకులు సెంటర్లలో నాయకులు రంగా విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమాల్లో శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు నివాళులర్పించారు.


రంగా జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

కోడూరు: స్థానిక ప్రధాన సెంటర్‌లో రంగా విగ్రహానికి వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువకులు కోడూరు వంతెన సెంటర్ నుంచి ఉల్లిపాలెం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రంగా చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఉల్లిపాలెంలోని రంగా కాంస్య విగ్రహానికి కాపు యువత పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడూరు తూర్పు, పిట్టల్లంక, వి.కొత్తపాలెంలోని రంగా విగ్రహాల వద్ద జయంతి వేడుకలు చేశారు.

బంటుమిల్లి: స్థానిక లక్ష్మీపురం సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగా విగ్రహం వద్ద నివాళులర్పించారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల శిక్షణను వినియోగించుకోండి

చిట్టూర్పు(ఘంటసాల): మహిళల ఆర్థిక స్వావలంబనకు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని వినియోగించుకోవాలని చల్లపల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ పి.వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలో గురువారం చల్లపల్లి యూనియన్ బ్యాంకు, మచిలీపట్నం పట్టాభి మెమోరియల్ సంయుక్త ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మితో కలసి మేనేజర్ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ 18 నుంచి 40 సంవత్సరాల లోపు ఉన్న 35 మంది మహిళలకు రెండు వారాల పాటు జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మరో 30 మందికి మహిళలకు మరో రెండు వారాల పాటు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం చల్లపల్లి యూనియన్ బ్యాంక్ గ్రామీణ అభివృద్ధి అధికారి కొనకళ్ల భవ్య బదిలీపై నరసారావుపేట రీజియన్‌కు వెళుతున్న సందర్భంగా ఆమెను డ్వాక్రా గ్రూపు సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ ప్రతినిధి గోపీనాథ్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుతికొండ వర ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ అధికారికి సత్కారం

ఘనంగా పింగళి, అల్లూరి, రంగా జయంతి


పింగళి, అల్లూరి, రంగా చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా జయంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు.. పింగళి, అల్లూరి, రంగా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య మన ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని చెప్పారు. స్వాతంత్య్రమే లక్ష్యంగా బ్రిటీష్ వారిని ఎదురొడ్డి ప్రాణాలర్పించినఅల్లూరి త్యాగనిరతి, పీడిత ప్రజల కోసం పోరాడిన వంగవీటి రంగా ఆశయాలు యువతకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, రాధా రంగా మిత్ర మండలి దివి యూనిట్ అధ్యక్షుడు రాజనాల మాణిక్యాలరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సింహాద్రి రామనాథం, చింతలపూడి బాలు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై అప్రమత్తం


అవగాహన పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

ఘంటసాల: డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ బి.మారుతీ శేషమాంబ అన్నారు. ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ, పంచాయతీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో డయేరియా నియంత్రణపై ఎంపీడీవో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ శేషమాంబ మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. ఘంటసాల పీహెచ్‌సీ డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఒక రోజులో మూడు అంతకంటే ఎక్కువసార్లు పల్చని విరోచనాలు అయితే అతిసారం అంటారని, నివారణకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, తగినంత పోషకాహారం, శుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. ఘంటసాల, ఘంటసాలపాలెం, శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ)లో పాముకాటు, కుక్కకాటు, తేలుకాటుకు మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు ఉపయోగించుకోవాలని కోరారు. శ్రీకాకుళం హెల్త్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచనలు చేశారు. అనంతరం అతిసార (డయేరియా) పై అవగాహన కల్పించే వాల్‌పోస్టర్లు, కరపత్రాలను అధికారులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ గుత్తికొండ కిషోర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మయ్య, ఘంటసాలపాలెం, శ్రీకాకుళం పీహెచ్‌సీ డాక్టర్లు యు.నిఖిత ప్రసాద్, పి.హనుమరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పెంకుటింటిలో విద్యుదాఘాతం

ఘంటసాల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెంకుటిల్లు లోపల దగ్ధం కావడంతో సామగ్రి కాలిపోయిన సంఘటన మండల కేంద్రమైన ఘంటసాలలో గురువారం చోటు చేసుకుంది. మొవ్వ ఫైర్ స్టేషన్ అధికారులు అందించిన వివరాల మేరకు ఘంటసాల గ్రామానికి చెందిన గొర్రెపాటి నారాయణరావుకు చెందిన పెంకుటింటిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా లోపల వస్తువులు కాలిపోయాయని, అద్దెకు ఉంటున్న వెంకటేశ్వరరావు ఇంటిలో వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్ పాక్షికంగా కాలి పేలకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న మొవ్వ ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ఫైర్ అధికారులు అంచనా వేస్తున్నారు.

పింగళి వెంకయ్యకు నివాళి


చల్లపల్లి(అవనిగడ్డ): జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు స్థానిక జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అవనిగడ్డ గాంధీక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య, స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహనరంగా, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్రపటాలకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, ఆర్యవైశ్య సంఘం నేత రాజమోహనరావు తదితరులు నివాళులర్పించారు.

పెదపట్నంలో రేషన్‌షాపు సీజ్



కోనేరుసెంటర్: బందరు మండలం పెదపట్నం గ్రామంలో రెవెన్యూ సిబ్బంది గురువారం రేషన్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. గ్రామంలోని 637001 నంబర్ రేషన్‌షాపులో రెవెన్యూ సిబ్బంది తనిఖీలు చేయగా 28.2 క్వింటాళ్ల బియ్యం, 64 కేజీల పంచదారతో పాటు 6 కేజీల బెల్లం తక్కువగా ఉండటంతో అధికారులు డీలర్ నుంచి వివరణ కోరారు. డీలర్ సరైన సమాధానం చెప్పకపోవడం, సరుకు చూపించలేకపోవడంతో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆదేశాల మేరకు సదరు షాపు సీజ్ చేశారు. తనిఖీల్లో డిప్యూటీ తహసీల్దార్ సుభానీ, ఆర్ఐ యాకూబ్, వీఆర్వో గణేష్ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



కోడూరు: లయన్స్ క్లబ్ దివిసీమ-కోడూరు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ఆర్యవైశ్య ప్రార్థనా మందిరంలో గురువారం క్లబ్ మండలాధ్యక్షుడు సీతారత్నసాయిబాబు పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కోడూరు ఎస్ఐ శిరీష శిబిరాన్ని ప్రారంభించారు. సృష్టిలో కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక వసువు రక్తమేనని, దాన్ని దానం చేసి ఇతరులకు పునర్జన్మను ఇవ్వడం అదృష్టమని ఎస్ఐ చెప్పారు. ఇలాంటి శిబిరాలు నిర్వహించిన లయన్స్ ప్రతినిధులను అభినందించారు. విజయవాడకు చెందిన చిగురుపాటి మంజువాణి లయన్స్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు శిబిరంలో వైద్యసేవలందించారు. 72మంది యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.